# కొనుగోలు కేంద్రాలకు నాణ్యతా ప్రమాణాలతో తీసుకువచ్చేలా క్షేత్రస్థాయిలో రైతులను అవగాహన పరచాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు**




భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- కొనుగోలు కేంద్రాలకు నాణ్యతా ప్రమాణాలతో తీసుకువచ్చేలా క్షేత్రస్థాయిలో రైతులను అవగాహన పరచాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో వానాకాలం ఖరీఫ్ 2023 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణపై వ్యవసాయ అధికారులు, ప్యాక్స్ సెంటర్ల కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హాజరైన అదనపు కలెక్టరు మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యం తీసుకువచ్చేలా అవగాహన పరచాలని, ప్రతిరోజు వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని పరిశీలించి నాణ్యతా ప్రమాణాల సర్టిఫికెట్లు నిర్వాహకులకు ఇవ్వాలని ఆదేశించారు. తేమ 17 శాతానికి తక్కువ ఉండాలని, మట్టి పెల్లలు 1 శాతం, పొల్లు 1 శాతం, రంగు మారిన చెడిపోయిన ధాన్యం 5 శాతం, గట్టిపడని తాలు 3 శాతం, ఇతర ధాన్యాలు 6 శాతం మించకుండా ఉండేలా రైతులను అవగాహన పరచాలని తెలిపారు. కేంద్రాల వద్ద రైతుల ధాన్యాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్స్ నిర్వహకులకు ఇవ్వాలని తెలిపారు. గతంలో ఓటీపి ప్రక్రియ ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ముఖ్యంగా ఈసారి రైతుల నుండి బయోమెట్రిక్ పద్దతి ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేయడం జరుగుతుందని, బయోమెట్రిక్ పద్ధతి గురించి రైతులకు తెలిసేలా గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. కొనుగోళ్లు పూర్తి కాగానే ట్యాబ్ ఎంట్రీ చేసి సకాలంలో రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీరియల్ ప్రకారం రైతుల నుండి కొనుగోలు చేయాలని, ప్రతి రోజూ బయోమెట్రిక్, డేటా కలెక్షన్, రైతుల ఖాతాలలో ఎంత డబ్బు జమ అయిన వివరాలతో కూడిన డైలీ రిపోర్టు సకాలంలో పంపాలని, కొనుగోళ్ల ప్రక్రియపై తరచూ టెలికాన్ఫరెన్సు నిర్వహిస్తామని, ఐకెపి, మార్కెటింగ్, వ్యవసాయ అధికారుల సమన్వయంతో కొనుగోళ్ల ప్రక్రియను సాఫీగా విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, రవాణా శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ పద్ధతి ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడాన్ని రైతులకు తెలుపాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- బయోమెట్రిక్ పద్దతి ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఇందుకోసం గ్రామాలలో రైతులకు తెలిసేలా విస్తృత ప్రచారం చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు ఐకెపి,మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వానాకాలం ఖరీఫ్ 2023 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణపై ఎపిఎంలు, ట్యాబ్ ఆపరేటర్లకు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు, మార్కెటింగ్ రీసోర్స్ పర్సన్లకు, ఐకెపి సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టరు రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణపై వివరించారు. కొనుగోలు కేంద్రాలలో గన్నీ బ్యాగులు, తూకం, తేమ యంత్రాలు, టెంట్లు, విద్యుత్, మంచినీటి సౌకర్యం, ట్యాబ్ ఎంట్రీకి కావలసిన ఇంటర్నెట్, తదితర వసతులు ఏర్పరచుకున్న తర్వాతనే కేంద్రాలను ప్రారంభించాలని, ముఖ్యంగా హమాలీలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గతంలో ఓటీపి ప్రక్రియ ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ముఖ్యంగా ఈసారి రైతుల నుండి బయోమెట్రిక్ పద్దతి ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేయడం జరుగుతుందని, బయోమెట్రిక్ పద్ధతి గురించి రైతులకు తెలిసేలా గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. కొనుగోళ్లు పూర్తి కాగానే ట్యాబ్ ఎంట్రీ చేసి సకాలంలో రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీరియల్ ప్రకారం రైతుల నుండి కొనుగోలు చేయాలని, వ్యవసాయ అధికారుల సహకారంతో ధాన్యం నాణ్యతపై రైతులకు అవగాహన కలిగించాలని సూచించారు. ప్రతి రోజూ బయోమెట్రిక్, డేటా కలెక్షన్, రైతుల ఖాతాలలో ఎంత డబ్బు జమ అయిన వివరాలతో కూడిన డైలీ రిపోర్టు సకాలంలో పంపాలని, కొనుగోళ్ల ప్రక్రియపై తరచూ టెలికాన్ఫరెన్సు నిర్వహిస్తామని, ఐకెపి, మార్కెటింగ్, వ్యవసాయ అధికారుల సమన్వయంతో కొనుగోళ్ల ప్రక్రియను సాఫీగా విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, అడిషనల్ డిఆర్డిఎ జోజప్ప, డిపిఎం. సునీల్, రవాణా శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షులుగా అబ్రమేని దేవేందర్, ఉపాధ్యక్షులుగా. వాయిస్ టుడే మేకర్తి శ్రీనివాస్**

ముస్తాబాద్ : ముస్తాబాద్ మండలం నూతన ప్రెస్ క్లబ్ సభ్యులు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షునికి ప్రెస్ క్లబ్ సభ్యులందరూ ఘనంగా శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అబ్రమేని దేవేందర్ (వెలుగు), గౌరవ అధ్యక్షులు అవధూత శేఖర్ (సాక్షి ), గౌరవ సలహాదారుగా చెవుల మైలారం యాదవ్ (ఆంధ్రజ్యోతి) ఉపాధ్యక్షులుగా మేకర్తి శ్రీనివాస్ (వాయిస్ టుడే), మెంగని రాజు ( వాయిస్ న్యూస్) ప్రధాన కార్యదర్శి పెద్దిగారి దేవరాజు (కలం నిఘా), సంయుక్త కార్యదర్శి గుండవేని దేవరాజు (తెలంగాణ ఎక్స్ ప్రెస్), కోశాధికారి కడమంచి రవి (వాస్తవం), కార్యదర్శి నేరెళ్ల స్వామి (ప్రజాపక్షం)కార్యవర్గ సభ్యులు కరెడ్ల రాజ్, కిరణ్ రెడ్డి (కానుక), డొక్క రాజేష్ (ప్రజాస్ఫూర్తి), దబ్బెడ రమేష్ (ప్రజా తీర్పు), కొల్లూరి సంతోష్ (నిజం), తాటిపల్లి రాజేష్(అక్షర విజేత), కర్రోళ్ళ రాజు (న్యూస్ తెలంగాణ), ఎన్నుకున్నట్లు నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు అబ్రమేని దేవేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



## కేటీఆర్ ఆశీర్వాద సభ స్థలాన్ని పరిశీలించిన మంత్రి గంగుల

కరీంనగర్ అక్టోబర్ 13(వాయిస్ టుడే)ఈనెల 18వ తేదీన కరీంనగర్ లో కేటీఆర్ ఆశీర్వాద సభ నిర్వహించే స్థలాన్ని స్థానిక రామ్ నగర్ లోని మార్కెఫెడ్ గ్రౌండ్, ఎగ్జిబిషన్ గ్రౌండ్ ను మంత్రి గంగుల కమలాకర్ శుక్రవారం పరిశీలించారు. వారి వెంట నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, డివిజన్ కార్పొరేటర్ శ్రీకాంత్, టీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, నాయకులు తదితరులున్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ షబ్బీర్ అలీ గెలుపు ఖాయం

**భారీ మెజారిటీతో గెలిపిస్తాం. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మైనార్టీ రఫీయొద్దీన్**

**కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమం అభివృద్ధి**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని రఫీయొద్దీన్ అన్నారు. కామారెడ్డి జిల్లా నాలుగు నియోజకవర్గ వర్గాల్లో కాంగ్రెస్ టికెట్ ఎవరికీ వచ్చిన కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. కార్యకర్తలు మాత్రం పార్టీనీ అరు గ్యారంటి పథకాలను ప్రజలలో తీసుకవేలాలి ప్రజలను చేతన్యం చేయాలి టికెట్ ఎవరికి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి ముందు ఉండాలి అని అన్నారు. బిఆర్ఎస్ పాలనపై ఎక్కడ చూసిన ప్రజలు నిప్పులు కక్కుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ గారు ప్రత్యేక రాష్ట్రాన్ని కేటాయిస్తే కల్వకుంట్ల కుటుంబం అధికారాన్ని చేపట్టి పాలనను భ్రష్టు పట్టించిందన్నారు. ఎన్నికలు వస్తె హామీలు ఇవ్వడం అయిపోయాక నాలుగేండ్ల తరువాత అరకోరగా బిఆర్ఎస్ నాయకులకే పథకాలు ఇవ్వడం వారి నైజం అని ఎద్దేవా చేశారు. నీతి కథలు అల్లడంలో నేర్పరి తప్ప సంక్షేమ పాలనలో కోట్లాదిపతి అని ఆరోపించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు అంటూ అందులో రెండు, మూడు ఇచ్చి తన నైజాన్ని కప్పి పుచ్చుకునేందుకు అత్యల్ప వేషాలు వేస్తారన్నారు. ప్రభుత్వ పథకాలు కాకుండా, స్వంత నిధులతో కానీ ఆయన ప్రేమతో కానీ నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని అని చెప్పుకోవచ్చున్నారు. ఎన్నికలు వస్తే ప్రజలతో కలిసి మెలిసి ఉన్నట్లు. అయిపోయాక ఇంకో తత్వాన్ని ప్రదర్శించే అన్నారు. అలాంటి బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని వెల్లడించారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సోనియాగాంధీ గారు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా ప్రజా సంక్షేమం కోసంఅమలు చేస్తామని సూచించారు.

## పొరపాట్లకు ఆస్కారం లేని విధంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి**



కరీంనగర్ అక్టోబర్ 13(ఐస్ టుడే)రానున్న అసెంబ్లీ ఎన్నికలు-2023 లలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేని విధంగా ఎన్నికల విధులను నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పోలింగ్ రోజున ఒక్కరు పొరపాటు చేసిన దాని ఫలితాన్ని జిల్లా మొత్తం బాధ్యత వహించాల్సి వస్తుందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అనంతరం పోలింగ్ మెటీరియల్ వీవీ పాట్, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్ లపై అవగాహన కల్పించారు. అవసరమైన వారి కోసం కలెక్టరేట్ లో శనివారం కూడా పోలింగ్ మెటీరియల్ ను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం ఇంటిగ్రెటెడ్ కాల్ సెంటర్, కలెక్టరేట్ కార్యాలయం మొత్తం తిరిగి ఎన్నికల నియావళికి మేర పోస్టర్లు, బ్యానర్లు ఉన్నాయా? అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీఓ కే.మహేశ్వర్, మార్కెటింగ్ అధికారి పద్మావతి, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, సీపీఓ కొమరయ్య, జిల్లా ట్రేజరి ఉ పసంచాలకులు నాగరాజు, కలెక్టరేట్ ఏఓ సుధాకర్, తహసీల్దార్లు తిరుమల్ రావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్ల ఎక్సైజ్ సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన శంకర్ పల్లి గౌడ సంఘం సభ్యులు

చేవెళ్ల...అక్టోబర్ 13 (వాయిస్ టుడే)చేవెళ్ల ఎక్సైజ్ సీఐ సుజాతను రంగారెడ్డి జిల్లా గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు శ్రీశైలం గౌడ్, కార్యదర్శి రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం శంకర్ పల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, సభ్యులతో కలిసి ఆమె కార్యాలయంలో సిఐ కి పూల గుచ్చం ఇచ్చి, మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ గౌడ సంఘం కార్మికుల సమస్యలను తీర్చాలని సిఐ ని కోరారు. సీఐ సానుకూలంగా స్పందించారని సంఘం నాయకులు తెలిపారు. సీఐ ను కలిసిన వారిలో సంగం ఉపాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, కార్యదర్శి రాములు గౌడ్, కోశాధికారి రాములు గౌడ్, డైరెక్టర్ గంగాధర్ గౌడ్, సభ్యులు వెంకటేష్ గౌడ్, జగన్ గౌడ్, కృష్ణ గౌడ్, హరి శంకర్ గౌడ్ పాల్గొన్నారు.



## ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ప్రణాళికాబద్ధంగా విధులను నిర్వర్తించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జెండగే హనుమంతు కొండిబా**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ప్రణాళికాబద్ధంగా విధులను నిర్వర్తించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జెండగే హనుమంతు కొండిబా ఎన్నికల నోడల్ అధికారులకు సూచించారు.

శుక్రవారంనాడు జిల్లాకు నూతన కలెక్టరుగా నియమితులైన ఆయన కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల నోడల్ ఆఫీసర్లతో సమావేశమై వారి విధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలను పాటిస్తూ బాధ్యతగా విధులను నిర్వర్తించాలని, సి-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, సువిధ ద్వారా వచ్చే అనుమతులను మొదట వచ్చిన వారికి మొదట పద్ధతిలో మంజూరు చేయాలని, పారదర్శకంగా బాధ్యతలను నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, అడిషనల్ డీసీపీ రవికుమార్, ఏసీపీలు వెంకటరెడ్డి, శివరామిరెడ్డి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా జెండగే హనుమంతు కొండిబా పదవి బాధ్యతలు స్వీకరణ

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా జెండగే హనుమంతు కొండిబా శుక్రవారం సాయంత్రం పదవీ బాధ్యతలు స్వీకరించారు. భువనగిరి లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న నూతన జిల్లా పాలనాధికారికి, అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు జి.వీరారెడ్డి,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు,అడిషనల్ డీసీపీ రవికుమార్,ఏసీపీలు వెంకటరెడ్డి,శివరామిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు కలెక్టర్ కు పూల బొకేలు అందించి స్వాగతం పలికారు.



## పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా కల్పించాలి

**జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ జి.వీరారెడ్డి**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ జి.వీరారెడ్డి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు ఆయన గుండాల మండల కేంద్రంలో 260,261,262 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ర్యాంపు,టాయిలెట్స్,విద్యుత్తు, మంచినీరు ఫర్నిచర్ తదితర వసతులు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. అంతకు ముందు తాసిల్దార్ కార్యాలయంలో 6,7,8 దరఖాస్తుల వివరాలను పరిశీలించారు. పెండింగ్ దరఖాస్తులు లేకుండా పరిష్కరించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జల కుమారి, అధికారులు ఉన్నారు.